17వ వసంతంలోకి
# సూర్య
## రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
శుక్రవారం 1 మార్చి 2024 | పేజీలు : 9

# బిఆర్ఎస్‌కు షాక్

**-రాజీనామా చేసిన ఇంచార్జి ఎంపీపీ సునితాఆంధ్యనాయక్ -త్వరలో కాంగ్రెస్‌లో చేరిక**



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 29): బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి మహేశ్వరం ఇంచార్జీ ఎంపీపీగా కొనసాగిన సునితాఆంధ్యనాయక్ రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. అడుగడుగున అవమానలే ఉన్నాయని, అత్మాభినం చంపుకోని పార్టీ ఉండలేమని పార్టీ సభ్యత్వరానికి రాజీనామ చేశామని అన్నారు. మిగతా 2లో

# నాలా పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే సబితా



బాలాపూర్ మేజర్ న్యూస్(పీబ్రవరి 29): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఒకటవ డివిజన్ వరలక్ష్మీ నగర్ సాయి బాలాజీ నగర్ సాయి కృష్ణ కాలనీలలో జరుగుతున్న ఎస్ ఎన్ డి పి నాలా పనులను మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఇట్టి నాలా పనులు నాణ్యతను పాటించి త్వరితగతిని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ సూర్ణ గంటి అర్జున్, పెద్ద బావి ఆనందరెడ్డి, కార్పొరేటర్ పెద్దబావి శ్రీనివాసరెడ్డి, సంరెడ్డి వెంకటరెడ్డి, బిమిడి జంగారెడ్డి, అభిమానులు కార్యకర్తలు మహిళలు అనుబంధ సంఘాల అధ్యక్షులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు, రంగారెడ్డి జిల్లా ఇంఛార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును గురువారం నాడు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, షాబాద్‌మండల పార్టీ అధ్యక్షులు కావలి చంద్రశేఖర్, మాజీ సర్పంచులు ఎం.డి. కాజుమియా పటేల్, రవీందర్ నాయక్, ఆంజనేయులు, నాయకులు కిషోర్ నాయక్, సుభాష్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి ,టేకులపల్లి రవి, మద్దూరు ప్రభాకర్ రెడ్డి, ఆంజనేయులు, అమెజాన్, రాజశేఖర్ తదితరులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సదర్భంగా నేతలు శాబాద్ మండలంలోని పలు సమస్యలను మంత్రి దృాఎష్టికి తీసుకోబోయే. వాటి పరిష్కారం కోసం ప్రయత్నించాలని కోరారు. – మేజర్ న్యూస్, రంగారెడ్డి.

### జిల్లాలో కిడ్నాపింగ్ వార్తల్లో
# నిజం లేదు

**▶▶ జిల్లా ప్రజలు ఎవరూ కూడా అలాంటి మెసెజ్‌లో సోషల్ మీడియాలో పెట్టోద్దు ▶▶ జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 29)ః జిల్లాలో పిల్లలను ఎత్తుకుని వెళ్లే గ్యాంగ్‌లు వస్తున్నారని సోషల్ మీడి యాలో జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదని జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎవరూ కూడా జిల్లా ప్రజలు భయబ్రాంతులకు గురిచేసే విధమైన మెసేజ్ లు, వీడియో లు సోషల్ మీడియా లో పెట్టవ ద్దని కోరారు. ఎవరైనా అనుమానస్పధమైన వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సంప్రదిస్తే పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కానీ దయచేసి అమాయకమైన వ్యక్తులను ఎవ్వరు కూడా ఇబ్బంది పెట్టవద్దన్నారు. ఏదైనా సమాచారం పోలీస్ అధికారులకు తెలియజేయటానికి డైల్ 100 గాని జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712670056 కు గాని సంప్రదించాలని కోరారు. రాత్రి, పగలు అనకుండా పోలీస్ అధికారులు 24 గంటలు అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు.

# అక్రమ నిర్మాణాలపై 'అధికారులు మౌనం'..!

**▶▶ 'విల్లాజ్జియో ఫామ్' ల్యాండ్‌లో అనుమతులకు మించి నిర్మాణాలు..? ▶▶ నిర్మాణాలపై స్పష్టత ఇవ్వని అధికారులు**
**▶▶ అక్రమ నిర్మాణాలకు అధికారుల అండ మెండుగా ఉన్నట్లు ఆరోపణలు**



వికారాబాద్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 29)ః వికారాబాద్ మండల పరిధిలోని సిద్దులూర్ గ్రామ రెవెన్యూ పరిధిలో 'విల్లాజ్జియో ఫామ్' ల్యాండ్‌లో కొనసాగుతున్న నిర్మాణాలకు అనుమతులు ఉన్నాయా..? లేవా అనే ప్రశ్నకు ఇప్పటి వరకు అధికారులు స్పష్టత ఇవ్వలేరు. ఫామ్ ల్యాండ్‌లో అనుమతులు గోరంతా.. నిర్మాణాలు కొండంత అన్న చందనంగా వ్యవహారం కొనసాగుతుంది. ఈ ఫామ్ ల్యాండ్‌లో సంవత్సరాల తరబడి నిర్మాణాలు కొనసాగుతున్నప్పటికి స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిదులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో వారిపై పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా గతంలో ఒక గ్రామ స్థాయి అధికారికి భారీగా ముడుపులు చెల్లించడంతో అతను అక్కడ జరిగే అక్రమ నిర్మాణాలను చూసి చూడనట్లు వ్యవహరించాడని ప్రచారం జరుగుతుంది. గత వారం రోజుల నుండి సూర్య దినపత్రికలో వరుస కథనాలు ప్రచురితం అవుతున్నప్పటికి అధికారుల నుండి సరైన వివరణ రావడం ఖష్టంగా మారిందని తెలుస్తుంది. ఆ ఫామ్ ల్యాండ్‌లో కొనసాగించే నిర్మాణాలు నిబంధనలకు లోబడి నిర్మిస్తే అధికారులు రిపోర్ట్ ఇవ్వడంలో ఎందుకు ఆలస్యం వహిస్తున్నారని ప్రశ్నలు వినిపిస్తున్నాయి. 4 రోజుల క్రితమే రిపోర్టు అందజేయాలని ఆదేశించిన డిఎల్‌పిఓ సంధ్యారాణి గత నాలుగు రోజుల క్రితమే డిఎల్‌పిఓ సంధ్యారాణి విల్లాజ్జియో ఫామ్ ల్యాండ్‌కు సంబందించి పూర్తి వివరాలు అందజేయాలని వికారాబాద్ ఎంపిఓ నాగరాజును డిఎల్‌పిఓ సంధ్యారాణి ఆదేశించారు. కాని ఇప్పటి వరకు ఎలాంటి వివరణ ఇవ్వకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అక్రమ

VILLAGGIO®

నిర్మాణాలకు అండగా ఓ అధికారి..? విల్లాజ్జియో ఫాంమ్ ల్యాండ్‌లో అనుమతులకు మించి నిర్మాణాలు చేపట్టడంలో ఓ అధికారి పాత్రం కీలకంగా ఉందని పలు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. అందులో జరిగే నిర్మాణాలకు పూర్తి అనుమతులు ఉన్నాయని పలు సందర్భాల్లో ప్రచారం చేసిన ఆ అధికారికి ప్రస్తుతం సూర్య దినపత్రికలో వరుస కథనాలు రావడంతో అధికారి మౌనం వహిస్తున్నట్లు తెలుస్తుంది. గతంలో అన్ని అనుమతులు ఉన్నట్లు ప్రచారం చేసిన ఆ అధికారి వారం రోజులైన పై అధికారులకు అనుమతులకు సంబందించి పూర్తి రిపోర్టు ఇవ్వకపోవడం విడ్డూరం. ఇది ఇలా ఉండగా... ఆ అధికారికి పెద్ద ఎత్తున ముడుపులు ముట్టినట్లు ప్రచారం జరుగుతుంది. 3 రోజుల్లో రిపోర్టుపై అధికారులకు అందజేస్తాంః ఎంపిఓ నాగారాజు సిద్దులూర్‌లోని విల్లాజ్జియో ఫామ్ ల్యాండ్‌కు వెళ్లి వివరాలు సేకరించాం.. పామ్ ల్యాండ్ యాజమాన్యానికి అనుమతులకు సంబందించి పూర్తి వివరాలు తమకు ఇవ్వాలని ఆదేశించడం జరిగింది. వారు 2,3 రోజుల్లో అందజేస్తామని తెలిపారు. ఆ ఫామ్ ల్యాండ్‌కు సిబందించి పూర్తి వివరాలు సేకరించిపై అధికారులకు తొందరలోనే అందజేస్తాం...

# మీర్‌పేట్ 28వ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడిగా నారిన బలరామకృష్ణ

## నియామక పత్రాన్ని అందజేసిన మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి





బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 29): మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్ బి ఆర్ఎస్ అధ్యక్షుడిగా నారిన బలరామకృష్ణ నియమిస్తూ నియామక పత్రాన్ని మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబిత ఇంద్రారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యురాలు మాట్లాడుతూ..పార్టీ అభివృద్ధికి దోహదపడాలని అందరినీ కలుపుకొని పోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఉద్యమ నాయకులు హనుమంతరావు, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, దుర్గా దీపలాల్ చౌహాన్, రాజు, నాగరాజు, వీర రాఘవరెడ్డి, లక్ష్మి, సంతోష రెడ్డి,మహిళలు, కార్య కర్తలు అభిమానులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య రమేష్ గురూజీ...సంస్కార,వికాస సాధన యోగ... విజ్ఞాన శిబిరం



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 29): బాలాపూర్ ఉన్నత పాఠశాలలో ఆచార్య రమేష్ గురూజీ సంస్కార వికాస సాధన యోగ విజ్ఞాన శిబిరం ఏర్పాటు చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ ఉన్నత పాఠశాలలో శ్రీ సత్య సాయి సేవా సంస్థల మీర్పేట్ సమితి వారి సౌజన్యంతో ఆచార్య రమేష్ గురూజీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంస్కార వికాస సాధన-యోగ విజ్ఞాన శిబిరంలో విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యా యులకు పాదపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, జి చెన్నకేశవ పిఆర్టియు రాష్ట్ర నాయకులు గోవర్ధన్ యాదవ్, మహేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సత్యసాయి సేవాసమితి మిర్పేట్ సమితి ప్రతినిధులు గంగా యాదగిరిరావు, రమాదేవి, చైతన్యకుమార్, భూషణ్, పురోహిత్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పంపిణీ

### - నందిగామ మండల పశువైద్యాధికారి డాక్టర్ విష్ణువర్ధన్‌గౌడ్

నందిగామ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 29): నందిగామ మండలంలోని అన్ని గ్రామాలలో మార్చి1 నుండి 30వ తేది వరకు పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పశుసంతతికి ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల పశువైద్యాధికారి డాక్టర్ విష్ణువర్ధన్‌గౌడ్ తెలిపారు. పశువుల్లో సోకే సీజనల్ వ్యాధుల నివారణకు టీకాలు ఎంతగానో దోహదం చేస్తుందని, రైతులు, పాడిరైతులు, పశుపోశకులంతా ఈ అవకాశాన్ని సద్వినీయోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈమేరకు మండలంలో నేటి నుండి నిర్వహించనున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పంపిణీ కార్యక్రమ వివరాలను గురువారం డాక్టర్ విష్ణువర్ధన్‌గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.

# బిఆర్ఎస్‌కు షాక్

**మొదటిపేజీ తరువాయి...** పేరుకు మాత్రమే పదవి ఇచ్చారు తప్ప బాధ్యతలు వారి చేతులోనే ఉంచుకున్నారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీకోసం కష్టపడి పని చేసిన వారికి తగిన గుర్తింపు ఇవ్వడం లేదని, మాయ మాటాలు చెప్పేవారికి గుర్తింపు లభిస్తుందని అన్నారు. పార్టీలో కొందరు నేతలు సబితాఇంద్రారెడ్డికి తన పైన లేనిపోని మాటాలు చెప్పి దూరం చేశామని తెలిపారు. మనస్సు చంపుకోని పార్టీలో పనిచేయలేమని అన్నారు. ఎంపీటీసీ, వైస్ ఎంపీపీగా, ఇంచార్జీ ఎంపీపీగా అవకాశ ఇచ్చిన మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.త్వరలో తమ అనుచరులతో చర్చించి కాంగ్రెస్ పార్టీలో చేరుతామని అన్నారు. సునితాఆంధ్యానాయక్‌తో పాటు భర్తకుండా పార్టీకి రాజీనామ చేశారు.

## ఘనంగా కౌన్సిలర్ లక్ష్మీనారాయణ పుట్టినరోజు వేడుకలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి29):జల్ పల్లి మున్సిపాలిటీ 18వ వార్డు కౌన్సిలర్ కే.లక్ష్మీనారాయణ పుట్టినరోజు వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలలో పలువురు నాయకులు 19వ వార్డు కౌన్సిలర్ పల్లపు శంకర్, దేవరాయ సుధాకర్, కే శ్రీకాంత్ గుండు నర్సింగ్, అంకం జగన్, శశి, పల్లపు బీమ్ తదితరులు కౌన్సిలర్ కు పూలమాలవేసి, శాలువాతో సన్మానించి, కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు

## ఆస్తి పన్ను చెల్లించుటకు ఇదే గొప్ప అవకాశం

**★ఆస్తి పన్నులలో 90 శాతం మాఫీ... 10 శాతం మాత్రమే వసూలు**

**★ మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చంద్రశేఖర్ గుప్తా**

బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 29): ఆస్తి పన్నులలో 90 శాతం తగ్గించి 10 శాతం వసూలు చేయడం జరుగుతుందని కమిషనర్ పేర్కొన్నారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో అడ్మినిస్ట్రేషన్ ప్రభుత్వం ఉత్తరువు 101 ద్వారా ఆస్తిపరుల బకాయిలను అపారాధ రుసుము 90 శాతం మాఫీతో కేవలం 10 శాతం వసూలు మాత్రమే చెల్లించేందుకు చివరి గొప్ప అవకాశం కల్పించడం జరిగిందని మీర్పేట్ నగరపాలక సంస్థ కమిషనర్ చంద్రశేఖర్ గుప్తా పేర్కొన్నారు. ఆస్తి పన్ను చెల్లింపుదారులకు వన్ టైం స్కీం కింద వారి బకాయి ఉన్నవారికి 90 శాతం రాష్ట్ర ప్రభుత్వం మాఫీ చేస్తుందని తెలిపారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఇట్టి చివరి అవకాశాన్ని మీరు పేట్ నగరపాలక సంస్థ గృహ మరియు వాణిజ్య వినియోగదారులందరూ వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. సకాలంలో పనులు చెల్లించి కార్పొరేషన్ అభివృద్ధికి సహకరించాలని కమిషనర్‌కోరారు.

## 9,10న ఉమ్మడి రంగారెడ్డిలో వాలీబాల్ టోర్నమెంట్

చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 29) ః ఈనెల 9,10వ తేదీల్లో ఓపెన్ టూ ఆల్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్స్ ఓ ప్రకటనలో తెలిపారు. చేవెళ్ల మండల పరిధిలోని దామరిగిద్ద గ్రామంలో సీనియర్ నేషనల్ క్రీడాకారుడు బోడ అనిల్‌కుమార్ స్మారకార్థం వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున అసక్తి గల క్రీడాకారులు 7,8వ తేదీల లోపు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఓపెన్ టూ ఆల్ విభాగంలో అన్ని రాష్ట్రాల క్రీడాకారులు అర్హులు అని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9652367268,9989379147,7680988771,903218840 సంప్రదించగలరు.

# 9వ వార్డులో సమస్యల పరిష్కారానికి చొరవ

## కౌన్సిలర్ లక్ష్మీ ప్రవళిక కిరణ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 29) : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని 9 వ వార్డులో ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ చూపడం జరుగుతుందని కౌన్సిలర్ లక్ష్మీ ప్రవళిక కిరణ్ అన్నారు. గురువారం వార్డు పరిధిలోని వైఎస్ఆర్ చర్చి నుంచి సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు రోడ్డు వెళ్లే దారిలో సీసీ రోడ్డు పనులను లక్ష్మీ ప్రవళిక కిరణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. స్థానిక ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా పరిష్కరిస్తున్నామన్నారు. పనుల్లో ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా

## ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు : ఎస్సై మారయ్య



ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్(ఫిబ్రవరి 29): రోడ్లపై వాహనాలు జాగ్రత్తగా నడపాలని ఇబ్రహీంపట్నం సబ్ ఇన్స్పెక్టర్ మారయ్య సూచించారు. ఈ సందర్భంగా గురువారం ఎస్సై మారయ్య ఒక ప్రకటనలో మాట్లాడుతూ అతివేగంగా నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. వాహనాదారులు జాగ్రత్తగా వాహనాలు నడిపితే ప్రమాదాలు జరగ వన్నారు. సాగర్ రహదారిపై ఖానాపూర్ గేట్ నుండి మంగళ్ పల్లి వరకు వాహనాల తనిఖీలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శాంతి భద్రతలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రతి పౌరుడు పోలీసులకు సహకరించాలని కోరారు. వాహనదారులు తప్పకుండా హెల్మెట్, సీటు బెల్టు ధరించాలన్నారు. ప్రతి వాహానదారుడు నియమ,నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఎస్సై మారయ్య వాహనదారులకు సూచించారు.

## నూతన వధువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్





తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 29) : మాడ్గుల మండల జర్పులతాండా గ్రామపంచాయతీకి చెందిన తాజా మాజీ సర్పంచ్ హీరాదేవి, మాజీ ఎంపీపీ జర్పుల జైపాల్ నాయక్ దంపతుల కుమారుడు బిఆర్ఎస్ ఎస్టీసెల్ మండల అధ్యాక్షులు జర్పుల విజయ్ కుమార్ నాయక్, విజయ దంపతులను కల్వకుర్తి నియోజక వర్గ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్‌యాదవ్ ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా తలకొండపల్లి మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన చంద్రయ్యగౌడ్ కుమారుడు రాఘవేందర్ గౌడ్ నిశ్చితార్థ వేడుకకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, పరంధాములు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, శ్రీశైలం గౌడ్, మహేష్ పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న చిగురింత నరసింహారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 29):నూతన గృహప్రవేశానికి హాజరైన నగర పంచాయతీ మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 23వ డివిజన్ మారుతీ నగర్ లో నూతన గృహప్రవేశ కార్యక్రమంలో బడంగ్పేట్ నగర పంచాయతీ మాజీ వైస్ చైర్మన్ మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిగురింత నరసింహారెడ్డి తోపాటు కార్పొరేటర్లు రాళ్ల గూడెం సంతోషా శ్రీనివాసరెడ్డి నాయకులు గట్టు బాలకృష్ణ పాల్గొన్నారు.

# నగ్న వీడియో వైరల్ చేసిన
# కామ కీచక డాక్టర్‌పై చర్యలు లేవా..?

- ప్రబుద్ధునికి అండగా నిలుస్తున్న కొందరు నేతలు
- కామ వాంఛ ఎంగిలి మెతుకులకు ఆశ పడుతూ డబ్బులు లాగిన కొందరు బ్రోకర్స్
- పిర్యాదు లేదు అంటూ ముందుకు రాని పోలీస్‌లు
- ఎన్నడూ లేని విధంగా తాండూరులో ఇలా జరగడం దేనికి సంకేతం
- ఎక్కడ చూసినా ఇదే చర్చ...



తాండూరు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 29)ః వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణములో ఒక అర్ ఎం పి డాక్టర్ వైరల్ చేసిన శృంగార రాసలీలా ల వైరల్ వీడియో కథ ఇంకా రక రకాలుగా ఎక్కడ చూసినా చర్చ జరుగుతూనే ఉంది తాండూరు టౌన్‌లోని ఓల్డ్ వెజిటేబుల్ మార్కెట్ లో క్లినిక్ నడుపుతున్న ఒక అర్ఎంపి డాక్టర్ తన ఆస్పత్రిలో నర్స్‌గా పనిచేస్తున్న మహిళతో పూర్తిగా నగ్నంగా అన్నీ కోణాల్లో సెక్స్ చేసిన వీడియో బయటకు వచ్చి వైరల్ అవుతున్న విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించి న స్టోరీ ఈ నెల 29వ తేదీన సూర్య దిన పత్రిక లో వచ్చిన విషయం తెలిసిందే. ఈ నగ్న వీడియో రచ్చ ఇంకా రకరకాల మలుపులు తిరుగుతూ ఎక్కడ చూసినా ఇదే చర్చ సాగుతుంది. పది రోజుల క్రితమే ఈ నగ్న వీడియో బయటకు వచ్చినట్లు తెలుస్తోంది. కామ కీచక డాక్టర్ తన దగ్గర నర్స్‌గా పనిచేస్తున్న మహిళకు మాయ మాటలు చెప్పి ఏదో ఒప్పించి ఒక్క ప్లాన్ ప్రకారం తన నివాసంలో అన్నీ కోణాల్లో చేస్తున్న శృంగారాన్ని క్లారిటీగా వీడియోలో చిత్రీకరించారు. ఇలాంటి వీడియో లు తరచుగా తీస్తూ శృంగారానికి సంబంధించిన నెట్‌లో అప్లోడ్ చేయడం, నగ్న వీడియో లు బయటకు అమ్మడం వంటివి ఈ డాక్టర్ చేస్తుంటారు అని బాగా ప్రచారం జరుగుతుంది. ఎట్లాగో పొరపాటున ఏదో వాట్సాప్ గ్రూప్ లో కి వెళ్ళడం .. వెంటనే డిలీట్ చేసిన కొందరు ఆ వీడియోను సేవ్ చేసుకోవడంతో ఒక్కరి నుండి ఒక్కరికి వెళ్లడంతో ఇప్పుడు ఆ శృంగార రాస లీలల నగ్న వీడియో వైరల్ అవుతుంది. ఈ వీడియో బయటకు వచ్చిన వెంటనే శృంగారంలో పాల్గొన్న మహిళ పోలిస్ స్టేషన్ మెట్లు ఎక్కడానికి పూను కున్న కొందరు నేతలు అడ్డు పడి బ్రేక్ వేశారు. ఇదే అనువుగా భావించి కొందరు మీడియా ముసుగులో శృంగారకీచక డాక్టర్ దగ్గర పెద్ద మొత్తంలో డబ్బు లు తీసుకొని పంచుకున్నట్లు ప్రచారం జరుగుతుంది. కామ కీచక పర్వం లో వదిలిన ఎంగిలి మెతుకులకు కుడా కొందరు నోరు తెరవడం నీచమైన పని అని పలువురు అంటున్నారు. సంఘటన రోజు రోజు మలుపులు తిరగడంతో కొందరు నేతలు రంగంలో దిగి కేసులు నమోదు కాకుండా అడ్డు కట్ట వేస్తున్నట్లు తెలుస్తోంది. ఇలాంటి సంఘటన తాండూరులో ఎప్పుడు జరుగలేదని ఇంత జరిగిన ఎవరూ నోరు మెదపడం లేదని సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. తన ప్రాంతంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కుడా ఇలాంటి సంఘటన లకు తావూ ఇవ్వకూడదని పలువురు అంటున్నారు. ఈ సంఘటన గురించీ తాండూరు టౌన్ సిఐ సంతోష్ కుమార్‌ను గురువారం సాయంత్రం ఫోన్‌లో సంప్రదించగా ఎలాంటి పిర్యాదు రాలేదని పిర్యాదు వస్తే కేసు నమోదు చేసి చర్యలూ తీసుకుంటామని అన్నారు.

# శంకర్ దాదాను... మరిపిస్తున్న ఆర్ఎంపీలు

- వచ్చీరాని వైద్యంతో గ్రామీణ జనానికి మందులు
- వైద్య ఆరోగ్య శాఖ మొద్దునిద్ర వీడేదెన్నడు !
- నిబంధనలు బేఖాతర్
- పాపం వైద్యులదే..

పొద్దుగాలటి సంది సంటోడు గుక్కపట్టి ఏడుస్తూనే ఉన్నడు. ఒళ్లంతా కాలిపోతుంది... చేతిలో చిల్లిగవ్వ లేదు. దవాఖానకు తీసుకెళ్లాలంటే మండలానికి పోవాలి... ఊర్ల ఆర్ఎంపీ సాబ్ దగ్గరికెళ్తే పైస లేనిదే చేయి పట్టడు.. ఊర్లోకి వెళ్లి ఎవరితానైనా అప్పు పుడుతుందో చూసిరా అయ్యా.. ఆర్ఎంపీ సాబ్ దగ్గరికెళ్లి మందు బిల్లులు తెచ్చి పందాం.. లేదంటే రాత్రికి మనం ఇబ్బంది పడాల్సి వస్తది.. ఇలా గ్రామీణ ప్రాంతాల్లో పైసల్లేని ఎంతో మంది కూలీనాలీ చేసుకునే పల్లె జనం ఆర్ఎంపీ వైద్యులమీదనే ఆధారపడాల్సి వస్తుంది. ఆర్ఎంపీలు కేవలం ఫస్ట్ ఏయిడ్ మాత్రమే చేయాల్సి ఉన్నా.. మన శంకర్ దాదా ఆర్ఎంపీలు మందు బిళ్లల దగ్గరి నుంచి సూదులు, గ్లూకోజ్లు, కట్లు కట్టడాలు చేస్తున్నారని విశ్వసనీయ సమాచారం.

మేడ్చల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 29) : మండలంలోని పల్లె జనానికి ఎలాంటి జబ్బులు వచ్చిన ఆర్ఎంపీలే దిక్కవుతున్నారు. దీనికి ప్రధాన కారణం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు సక్రమంగా పని చేయకపోవడమే. అందుబాటులో ఉండని ప్రభుత్వ వైద్యుల కంటే ఇంటి వద్దకు వచ్చి వైద్య సేవలు అందించే ఆర్ఎంపీలే వారి దృష్టిలో నయమనే భావన నెలకొంది. మండలంలోని చాలా గ్రామాల్లో పల్లె జనం ఇప్పటికీ ఆర్ఎంపీ వైద్యంపైనే ఆధారపడుతున్నారంటే వైద్య ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఊరికి ఇద్దరు ఆర్ఎంపీ డాక్టర్లు గ్రామాలలో చలామణి అవుతూ వందలాది మందికి వైద్య సేవలు అందిస్తున్నారు. మెడలో స్టెతస్కోప్ వేసుకుని చేయిపట్టి నాడి పరిశీలించి క్వాలిఫైడ్ వైద్యుల మాదిరిగా మందులు రాస్తున్నారు. పగలు - రాత్రిళ్లు అనే తేడా లేకుండా గ్రామాలలోని జనానికి అందుబాటులో ఉంటుండటంతో గ్రామస్తులు వారి వైపే చూస్తున్నారు.



**నిబంధనలు బేఖాతర్...:**

ఆర్ఎంపీ వైద్యులు కేవలం ఫస్ట్ ఏయిడ్ మాత్రమే చేయాలి. ఆ తరువాత రోగిని సంబంధిత వైద్యుల వద్దకు సిఫారస్ చేయాల్సి ఉంటుంది. నిబంధనలు ఉల్లంఘిస్తూ ఆర్ఎంపీ వైద్యులు పరిస్థితిని బట్టి వైద్యం అందిస్తున్నారు. జ్వరం, నొప్పులకు ఇంజక్షన్లు, వాంతులు, విరోచనాలకు గ్లూకోజ్లు పెట్టి గోలీలు ఇవ్వడం, గాయాలపాలైన వారికి కట్లు కట్టి చికిత్స చేయడం చేసేస్తున్నారు. కొన్ని పరిస్థితుల్లో వైద్యం చేయి దాటుతుండటంతో మొదటికే మోసం వచ్చిన పరిస్థితిలు మండలంలో ఉన్నాయని ప్రజలు చెబుతున్నారు. క్లినిక్ల పేరుతో ఆసుపత్రులు నిర్వహిస్తున్నా వైద్య ఆరోగ్య శాఖకు కనువిప్పు కలగడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై వైద్య ఆరోగ్య శాఖ చర్యలు తీసుకోవాలనే డిమాండ్ వినిపిస్తుంది.

**ఈ పాపం వైద్యులదే...:**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న వైద్యులు దాదాపు 50 - 60 శాతం మంది మండల కేంద్రాలకు పరిమితమవుతున్నారు. వైద్యులు స్థానికంగా ఉండాలనే నిబంధనలు ఉన్నా అడుగడుగునా నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు. ఉదయం 9 గంటలకు వచ్చి సాయంత్రం 4 గంటల వరకు ఉండాల్సి ఉన్నా కొందరు వైద్యులు నిర్ణీత సమయాన్ని పట్టించుకోవడం లేదని తెలుస్తుంది. మధ్యాహ్నం లంచ్ తర్వాత చాలా మట్టుకు వైద్యులు అందుబాటులో ఉండటం లేదని వార్తలు కోడైకూస్తున్నాయి. ఇక అస్పత్రులలో వైద్యులుగా పని చేసే వారు ప్రైవేట్ క్లినిక్లు పెట్టుకుని రెండు చేతులా సంపాదిస్తున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. ఇక కొంతమంది విధులకు ఆలస్యంగా రావడం వచ్చిన గంటో, రెండు గంటలు బాధ్యతలు నిర్వర్తించి లంచ్ అంటూ ఓ గంట వృధా చేయడం ఆ తర్వాత టప్పా సర్దేయడం చేస్తున్నారనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. పీహెచ్ సీలు, సబ్ సెంటర్లను ఆకస్మిక తనిఖీలు చేయాల్సిన డీఎంహెచ్ఓలు జిల్లా కేంద్రాలకే పరిమితం కావడం కూడా వీరి ప్రవర్తనలో మార్పు రాకపోవడమేనని తెలుస్తుంది. వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు మండల కేంద్రాల్లో, సబ్ సెంటర్లపై ఫోకస్ పెట్టి ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సర్వత్రా డిమాండ్ వినిపిస్తుంది.

(నోట్ : విస్తుపోయే విషయాలతో నేడు మరో కథనం)

## డ్రగ్స్ నివారణకు యువత ముందుకు రావాలి : సీఐ శ్రీనివాస్



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(ఫిబ్రవరి, 29):అనురాగ్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్-ఎల్ యూనిట్ వన్ టూ త్రీ ఆధ్వర్యంలో దత్తత గ్రామాలలో నిర్వహిస్తున్న సమ్మర్ స్పెషల్ క్యాంప్ లో భాగంగా గురువారం రోజు డ్రగ్స్ నివారణ కొరకు 150 వాలంటీర్లతో స్కిట్ చేశారు. పట్టణంలో శివారెడ్డి గూడా నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. సిఐ జే శ్రీనివాస్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని చెడు వ్యసనాలకు బానిస కావద్దని తెలిపారు.ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించడానికి ముందుకు వచ్చిన ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ పి.నవీన్, మధుకర్ పటేల్ చిన్ని శ్రీనివాస్ రావు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ప్రత్యేకంగా అభినందించారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(ఫిబ్రవరి, 29):ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధి మర్రిపలిగుడెం గ్రామం బీరప్ప స్వామి గుడి సమీపంలో ఎదులాబాద్ లక్ష్మి నారాయణ చెరువులో గుర్తు తెలియని ఓ మగ వ్యక్తి మృతదేహం లభ్యమైంది, మృతుని వయస్సు సుమారు 35 నుండి 40 సంవత్సరాల మధ్య ఉండొచ్చని, మృతుడు చామన ఛాయ రంగులో ఉన్నడని,మృతుడి వంటిపై గోధుమ రంగు శర్ట్,నల్ల కలర్ జీన్స్ ప్యాంటు ధరించి ఉన్నడని ఆ జీన్స్ ప్యాంటుపై MR.Pixel అని రాసి ఉన్నదని, మృతదేహాని పోస్టుమార్టం నిమిత్తం గాంధి ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని,మృతుని సమాచారం తెలిసిన వారు ఎవరైనా ఉంటే ఘట్కేసర్ పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని పోలీసులు తెలిపారు.

### మూడు చింతలపల్లి మండల
## సర్వ సభ్య సమావేశం
### పాల్గొన్న ప్రత్యేక అధికారులు



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 29) :మేడ్చల్ జిల్లాలోని మూడు చింతల పల్లి మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సర్వసభ సమావేశంలో ప్రభుత్వ భూములను కాపాడే విషయంపై హాట్ హాట్ గా సభ కొన సాగింది. ఎంపీపీ హారిక మురళి గౌడ్ అధ్యక్షతన గురువారం మూడు చింతలపల్లి మండలం కేంద్రంలో సర్వసభ సమావేశం ప్రత్యేక అధికారుల తో జరిగినటువంటి సాధారణ సర్వసభ్య సమావేశం ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించారు. మిషన్ భగీరథ విషయంలో నీటి నిల్వ వేసవికాలంలో అత్యవసరమని వాటిని సరైన పద్ధతిలో వీటిని నిలుపుకోవాలని చర్చ అధికారులతో కొనసాగింది.

ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో వత్స లాదేవి, ఎమ్మార్వో వెంకట నరసింహారెడ్డి, భగీరథ డీఈవో అర్చన, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు గోనె హనుమత్ రెడ్డి, ఎంపీటీసీ అఖిలేష్ రెడ్డి, కోఆప్షన్ నెంబర్ గౌస్ పాషా, పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.



# మహేశ్వరం ఎంపీపీగా కుండే వెంకటేష్

## - సమానంగా ఓట్లు రావడంతో డ్రా తీసిన ఎన్నికల అధికారులు - బీజేపీకి కలసివచ్చిన డ్రా ఫలితం





మహేశ్వరం,మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 29): ఎంపీపీ ఘట్టుపల్లి ఎంపీటీసీ కొరుపోలు రఘుమారెడ్డి తన పదవికి రాజీనామ చేయడంతో ఎంపీపీ పదవికి ఎన్నిక అనివార్యమైనంది . మండలంలోని 13 మంది ఎంపీటీసీ సభ్యులుండగా ఘట్టుపల్లి సభ్యులు రాజీనామతో 12 మంది సభ్యులు ఉన్నారు. నూతన ఎంపీపీ ఎన్నికకు 12 మంది సభ్యులకు అధికారులు నోటిసులు ఇచ్చి ఎన్నిక నిర్వహించారు. ఇంచార్జీ ఎంపీపీ సునితాఆంధ్యనాయక్ ఎన్నికల ఫలితాలు ప్రకటించవద్దని హైకోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాలు వచ్చేవరకు ఫలితాలు సీల్డ్ కవర్‌లో భద్రపర్చాలని అధికారులకు సూచించారు.

★ఎంపీపీగా కుండే వెంకటేష్ మొత్తం 12 మంది ఎంపీటీసీ సభ్యులలో బీఆర్ఎస్ పార్టీ నుండి ఎంపీపీగా కోళ్లపడకల్ ఎంపీటీసీ సభ్యులు హన్మగళ్ల చంద్రయ్య, బీజేపీ నుండి నాగారం ఎంపీటీసీ సభ్యులు కండే వెంకటేష్‌లు పోటి పడ్డారు. బిఆర్ఎస్ ఎంపీపీ అభ్యర్థి హన్మగళ్ల చంద్రయ్యకు దుబ్బచర్ల ఎంపీటీసీ సభ్యురాలు అనిరెడ్డి సువర్ణ ప్రతిపాదించారు. చంద్రయ్యకు విజయ్‌కుమార్, రమేష్ ,స్వప్న, కుమారి,సువర్ణలు ఓటు వేశారు. బీజేపీ ఎంపీపీ అభ్యర్థిగా కుండే వెంకటే ష్‌కు ఇంచార్జీ ఎంపీపీ సునితా నాయక్ ప్రతిపాదించారు. కుండే వెంకటేష్‌కు పోతర్ల సుదర్శన్ యాదవ్, వనంపల్లి అనురాధా, అనితానాయక్, మద్ది రాంరెడ్డి,సునితానాయక్‌లు ఓటు వేశారు. ఇంచార్జీ ఎంపీపీ సునితాంధ్యనాయక్ బీజేపీకి క్రాస్ ఓటంగ్ వేయడంతో బిఆర్ఎస్ బీజేపీ అభ్యర్థులకు సమానంగా ఓట్లు వచ్చాయి. ఎన్నికల అధికారిణి సుభాషిణిడ్రా తీయగా కుండే వెంకటేష్ పేరు వచ్చింది . ఎన్నికల ఫలితాలను సీల్డ్ కవర్‌లో ఎలెక్టర్‌కు పంపించారు. మహేశ్వరం ఎంపీపీ కమలం పార్టీ ఖాతాలోకి వెళ్ళింది . మహేశ్వరం మండల కేంద్రంలో బీజేపీ శ్రేణుల పెద్ద ఎత్తున్న పాల్గొన్ని సంబరాలు నిర్వహించారు.

## ఉపాధి కూలీలకు పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించాలి

### డీఆర్‌డీవో ఏపీడీ సక్రియ నాయక్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 29): ఉపాధిహామీ కూలీలకు పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించాలని డీఆర్‌డీవో సక్రియ సూచించారు. గురువారం రాచులూరు, బేగంపేట్ గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులు, నర్సరీలను ఎంపీడీవో సరితతో కలిసి తనిఖీ చేశారు. సక్రియా మాట్లాడుతూ...పని ప్రదేశంలో కూలీలకు తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్స్, నీడను ఇచ్చే నెట్ వ ంటి సదుపాయాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. నర్సరీలలో ఖాళీ బెడ్స్‌లో నీడనిచ్చే మొక్కలు అవెన్యూ ప్లాంట్స్, పెంచాలని, ప్రతిరోజు మొక్కలను నీటి పట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సెల్వమణి, ఈసీ, టీఏ,మేట్‌లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## కడ్తాల్‌లో సి.ఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన డిసిసి అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మలు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 29): ప్రజాసంక్షేమమే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని డిసిసి అధికారప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్‌లు అన్నారు. ఎన్నికల మెనిఫెస్టోలో ప్రకటించిన అనేక సంక్షేమ పథకాలే కాకుండ ప్రజలకిచ్చిన ఆరు గ్యారంటీలను తూచా తప్పక అమలుచేస్తూ ఇచ్చిన మాట నిలుపుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలంతా జేజేలు పలుకుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఈనెల 27న చేవెళ్ల వేదికగా జరిగిన జనజాతర సభలో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలలో భాగంగా మరో రెండు గ్యారెంటీలైన 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్, 200యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలు అమలైన సందర్భంగా గురువారం కడ్తాల్ మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిసిసి అధికారప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కేతావత్ హీరాసింగ్ నాయక్‌లు హాజరై పార్టీ శ్రేణులతో కలిసి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు 500 రూపాయలకే వంటగ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రజలందరి తరపున కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనకు మహిళలంతా బ్రహ్మరథం పడుతున్నారని, ఇందిరమ్మ రాజ్యంలో ఆరు గ్యారంటీలతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డు ఉన్న వారికి 10 లక్షల ఆరోగ్య భీమా పథకం ఇదివరకే అమలు చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన రెండున్నర నెలల్లోనే 4 పథకాలను అమలు చేసిన ఘనత మా కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని వారు ఉద్ఘాటించారు. ప్రజలకిచ్చిన హామీలతో పాటు 100 రోజుల్లో అరు గ్యారెంటీలను అమలు చేస్తుందని శ్రీనివాస్‌రెడ్డి, యాట నర్సింహ్మముదిరాజ్‌లు అన్నారు. తెలంగాణలో 10 ఏళ్ల తర్వాత ప్రస్తుతం ప్రజాపాలన ప్రారంభమైందని, రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ కార్యకర్తలు, అన్నివర్గాల ప్రజల అండదండలతో కాంగ్రెస్ అభ్యర్థులు భారీ మెజార్టీతో అత్యధిక స్థానాలు గెలిచి ఏఐసిసి నేట రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి బీఖ్యా నాయక్, ఎంపిటిసి పాలకూర్ల అద్దాల రాములు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జవహర్ నాయక్, కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీను, క్యామ రాజేష్, ఇమ్రాన్ బాబా, బోసు రవి తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి కొరత పరిష్కరించండి



మణికొండ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 29)ః మనికొండ మున్సిపల్‌లోని పరిధిలోని మణికొండ క్వార్టర్స్‌లో 16వ వార్డు మంచినీటి సమస్యతో అల్లాడుతున్న బస్తీ వాసులు నాలుగు రోజుల నుంచి మంచినీళ్లు రాక తీవ్ర ఇబ్బంది పడుతున్న బస్తీవాసులు మనికొండ మున్సిపల్‌లోని మర్రిచెట్టు వద్ద జలమండలి కార్యాలయంలో మేనేజర్‌ని కలిసి సమస్యలను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీటి బిల్లు లపై చర్చించడం జరిగింది. మిన హాయింపు కొరకు విన్నవించామన్నారు. బడుగు బలహీన వర్గాలు ఉన్న బస్తీ కాబట్టి మినిమం బిల్లు 200 రూపాయలు పెట్టాలని అన్నారు. పైప్ లైన్లు చిన్నగా ఉన్నవని పెద్ద లైన్‌లు వేయాలని కొరారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ పై అధికారులతో చర్చించి సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యజ్యోతి యువజన సంఘం సభ్యులు చైర్మన్ వెంకటరెడ్డి, అధ్యక్షుడు నరేష్, ప్రధాన కార్యదర్శి నరేందర్, అనిల్, మహేశ్వర్, మోహన్‌కృష్ణ, శివకుమార్, శంకర్, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ స్కూల్‌లో ఉత్సాహంగా ఈ కిడ్స్ అకడమిక్ ఫెయిర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి29):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలోని నారాయణ స్కూల్ లో ఈ కిడ్స్ అకాడమిక్ ఫెయిర్ పాఠశాల ఆవరణలో ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ రాష్ట్రాలకు చెందిన వేషధారణలో అందరినీ అలరించారు. ఈ కార్యక్రమానికి నారాయణ స్కూల్ జి ఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం రవీంద్రబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు చిన్నారులు ప్రదర్శించిన కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో సీవో ఈ కిడ్స్ స్వప్న,వాణి,హై స్కూల్ సిఓ మనోహర్ రెడ్డి, ప్రిన్సిపల్ రవికుమార్,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# దేవాలయం అభివృద్ధికి విరాళాలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 29) ః దేవాలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని చేవెళ్ల వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి అన్నారు. గురువారం చేవెళ్ల మండల పరిధిలోని ఆలూరు అనుబంధ గ్రామమైన వెంకన్నగూడలో హనుమాన్ దేవాలయం నిర్మాణానికి వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి లక్ష రూపాయాలు, కౌకుంట్ల ఎంపీటీసీ కావలి సుజాత కుమార్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు కావలి వెంకటేష్‌బాబు లక్ష రూపాయాలు, ఆలూరు మాజీ వార్డు సభ్యులు కవ్వగూడెం శ్రీకాంత్ లక్ష రూపాయాలు హనుమాన్ దేవాలయం అభివృద్ధికి తమవంతు సహకారంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండన్నోళ్ల రాంరెడ్డికి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... హనుమాన్ దేవాలయానికి ఎంతో ప్రతిష్ట ఉందని, దేవాలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని సూచించారు. దేవాలయ అభివృద్ధికి తమవంతు సహకారం అందించడం పూర్వజన్మసుకృతమని తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా
# నివారణ టీకాలు క్రమం తప్పకుండా వేయించాలి

● జిల్లా పశువైద్య, సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ అనిల్ కుమార్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి29)ః గోవు, గేదే జాతి పశువులలో ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం మార్చి నెలాఖరు వరకు నిర్వహించడం జరుగుతుందని జిల్లా పశువైద్య, సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ అనిల్ కుమార్ గురువారం ఒక ప్రకటన తెలిపారు.జాతీయ పశువ్యాధుల నివారణ కార్యక్రమములో భాగంగా గో మరియు గేదే జాతి పశువులలో ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం మార్చి ఒకటి 1 నుండి 30 వరకు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో జాతీయ పశువ్యాధుల నివారణ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. ముందస్తుగా వ్యాధి ప్రబలకుండా ఈ టీకాలు జిల్లాలో నెల రోజుల పాటు తేదీలు, గ్రామాలు, మండలాల వారిగా కార్యాచరణ ప్రణాళిక తయారు చేయడం జరిగిందని ఆయన వివరించారు. ప్రణాళిక ప్రకారము, పశువైద్య సిబ్బందిని జిల్లాలో 54 బృందాలతో మండలానికి 2-3 బృందాల చొప్పున ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఉన్న 1,38,092 గో జాతి మరియు 65,588 గేదె జాతి పశువులలో 3 నెలల వయసు పైబడిన పశువులన్నింటికి ఉచితముగా గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ బృందాలు మండల పశువైధ్యాధికారి ఆధ్వర్యంలో ప్రణాళిక బద్ధంగా చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు.స్థానిక ప్రజా ప్రతినిధులకు, పశు పోషకులకు ముందస్తుగా సమాచారం అందించి ముందుగా గ్రామాల్లో దండోర వేయించి నిర్ణయించిన తేదీలలో అన్ని మండలాలలోని గ్రామాలకు ఉదయాన్నే వెళ్లి, గ్రామంలోని అన్నీ గో జాతి మరియు గేదే జాతి పశువులకు ఉచితంగా గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పశువులలో కలిగే అంటు వ్యాధులలో గాలికుంటు వ్యాధి ప్రమాదకరమైందని, ఈ వైరస్ వ్యాధి సోకిన పశువుల నోటిలో మరియు కాళ్ళలో పుండ్లు ఏర్పడి మేత మేయక పోవడం వల్ల నడవలేకపోవడం తదితర ఇబ్బందులకు గురై నీరసించి పోవడంతోపాటు పాల ఉత్పత్తి గణనీయంగ పడిపోతుందని ఆయన వివరించారు. నిరక్ష్యం చేసిన సందర్భాలలో ముఖ్యంగా సంకర జాతి పశువులలో మరణాలు సంబవించే అవకాశముంటుందని తెలిపారు.పశువైద్యులు మరియు సిబ్బంది పేర్కొనబడిన తేదిలలో గాలికుంటు వ్యాధి టీకాలు వేసి దాని గుర్తింపు కొరకు ఆన్లైన్ భారత్ పశుదాన్ పోర్టల్ ద్వారా చెవిపోగు, పశువు వివరాలు మరియు పశువు యజమాని వివరాలు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. మన రాష్ట్రాన్ని వ్యాధి రహిత రాష్ట్రముగా అంతర్జాతీయ గుర్తింపు సాధించడానికి, పశు ఉత్పత్తుల విలువను పెంచడానికి సహకరించాలని ఆయన కోరారు. జిల్లా పశుపోషకులందరూ గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయించి, పశువైద్య సిబ్బందికి సహకరించి తమ పశువులకు అంటు వ్యాధులు సోకకుండ కాపాడుకోవలసిందిగా ఆయన ఆ ప్రకటనలో కోరారు.

# నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ అండగా ఉంటుంది

● డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి



ఆర్థిక సహాయం అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు.

కుల్కచర్ల,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 29)ఃనిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు భీంరెడ్డి అన్నారు. గురువారం కుల్కచర్ల మండల కేంద్రంలోని అంగడి బజార్‌లో బైరం వెంకటయ్య చాలా రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ గురువారం తెల్లవారుజామున మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భీంరెడ్డి వెంటనే స్పందించి అంత్యక్రియల నిమిత్తం 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్టీ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి చెలిమిళ్ల ఆనందం, రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్, స్థానిక నాయకులు కదుమూరి రాంరెడ్డి, మలే వెంకటయ్య గౌడ్, లింగంగారి రాములు గౌడ్, కృష్ణయ్య, రాములు, అక్బర్, శ్రీనివాస్, నర్సిములు, కళ్యాణ్, తదితరులు ఉన్నారు.

# వింటేజ్ సెంట్రల్ స్కూల్‌లో సైన్స్ ఫేర్ ప్రారంభం

## చేవెళ్ల మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి

మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 29)ః వికారాబాద్ జిల్లా మోమి న్ పేట్ మండల కేంద్రంలోని గురువారంవింటేజ్ సెంట్రల్ స్కూల్‌లో సైన్స్ ఫేర్ కు ముఖ్య అతిథిగా చేవెళ్ల మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర రెడ్డి హాజరై వెంటేజ్ సెంట్రల్ స్కూల్లో సైన్స్ పేర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పిల్లల చదువుతో పాటు ఆరోగ్యం మరియు పరిశుభ్రత చాలా ముఖ్యం అని అన్నారు. ప్రతి యొక్క విధ్యార్థి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఆయన తెలిపారు. భారతదేశంలో విద్యారంగం అభివృద్ధి చెందాలంటే ప్రధాన మంత్రి మోడి వల్లనే సాధ్యం అవుతుందని అన్నారు. కాబట్టి ఈసారి మోడి ని గెలిపించుకునే బాధ్యత మనందరిపై ఉన్నదనీ తెలిపారు. ఈ సందర్భంగా మోమిన్ పేట లోని ప్రభుత్వ పాఠశాలలో పలువురు ప్రతిభ కనబరిచిన విధ్యార్థులకు జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ తరపున స్కాలర్‌షిప్ లను మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమం లో మండల బిజెపి పార్టీ



అధ్యక్షులు లక్ష్మారెడ్డి స్కూల్ కరెస్పాండెంట్ శ్రీధర్ రెడ్డి, అనిత శ్రీధర్ రెడ్డి, ప్రిన్సిపాల్ మల్లికార్జున్, మాజీ ఉపాధ్యాయుడు మల్లయ్య, ఉపాధ్యాయులుతో పాటు పలువురు గ్రామ పెద్దలు నాయకులు నరసింహారెడ్డి మైపాల్ శేఖర్ బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షుడు గోవింద్ నాయక్‌ను సన్మానించిన బిజెపి నాయకులు



గోవింద్ నాయకుడు సన్మానిస్తున్న బిజెపి నాయకులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 29)ఃచౌడాపూర్ మండలానికి చెందిన బిజెపి నాయకుడు గోవింద్ నాయక్ ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షునిగా ఇటీవలే నియమించడం పట్ల గురువారం చౌడపూర్ బిజెపి మండల అధ్యక్షుడు బందయ్య ఆధ్వర్యంలో గోవింద్ నాయక్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తూ మరిన్ని ఉన్నతమైన పదవులు అనుభవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి శ్రీనివాసులు, మండల ప్రధాన కార్యదర్శి పాల రాజశేఖర్, యువ మోర్చా మండల అధ్యక్షుడు శరత్, యువ నాయకులు శ్రీను, సత్తయ్య, యాదగిరి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ లావాదేవీలపై అవగాహణ పెంచుకోవాలి

- ఆర్థిక నేరాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలి
- లీడ్ బ్యాంక్ మేనేజర్ ఐ. శ్రీనివాస్
- విద్యార్థులకు ఆర్.బీ.ఐ ఆఫ్ లైన్ క్విజ్ పోటీలు
- బహుమతుల ప్రదానం







మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 29)ః

ప్రతి విద్యార్థి నేటి ఆధునిక యుగంలో ఆర్థిక అక్షరాస్యతతో పాటు డిజిటల్ లావాదేవీల పై అవగాహణ పెంపొందించుకోవాని మేడ్చల్ - మల్కాజ్ గిరి జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజరు ఐ. శ్రీనివాస్ అన్నారు. ఆర్బీఐ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఫైనాన్సియల్ లిటరసీ వీక్ (ఆర్థిక అక్షరాస్యత) వారోత్సవాలలో భాగంగా, జిల్లాలో ప్రత్యేక క్యాంపుల నిర్వహణ జరుగుతోంది. అందులో భాగంగా గురువారం, కౌకూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ, మారుతున్న ఆధునిక సమాజంలో ప్రతి విద్యార్థి ఆర్థిక అక్షరాస్యత పట్ల అవగాహన పెంపొందించు కోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. తద్వారా విద్యార్థి త్వరితగతిగా ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి మార్గం సుగమం అవుతుందన్నారు. సొమ్మును వివేకంగా మదుపు చేయాలని ఆయన విద్యార్థులకు సూచించారు. తక్కువ కాలంలో ఎక్కువ రాబడి పథకాలు ప్రమాదకరమైనవని గుర్తు చేశారు. బ్యాంకులు కల్పిస్తున్న వివిధ పోదుపు పథకాలను గురించి వివరించారు. బ్యాంకుల ద్వారా విద్యా రుణం రూ.4 లక్షల వరకు పొందవచ్చని, ఇందుకు ఎలాంటి తాకట్టు అవసరం ఉందన్నారు. కోర్సు పూర్తయిన సంవత్సరం నుంచి డబ్బులు చెల్లించాల్సి ఉంటుందన్నారు.

ప్రధానో పాధ్యాయులుఎం. మురళి మాట్లాడుతూ, బ్యాంకింగ్ విధానం, డబ్బులు మదుపు చేయడంలో ప్రయోజనాలను వివరించారు. పిదప జిల్లా ఏఎంవో రవీందర్ రాజు మాట్లాడుతూ... డబ్బు విలువ, ఇంటి రాబడి, ఖర్చులు గురించి ప్రతి విద్యార్థి తెలుసుకొని, అనవరమైన ఖర్చులు తగ్గించుకొని తల్లిదండ్రులకు తోడ్పాటుగా వుండాలని సూచించారు. ఈ దిశగా ప్రజల్లో అవగాహన పెంచడానికి ఆర్బీఐనిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులకు ఆఫ్ లైన్ క్విజ్ పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్, ప్రాధానోపాధ్యాయులు మురళి, అధ్యాపకులతో కలిసి బహతుతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

## కాంగ్రెస్ పార్టీ చౌడపూర్ మండల అధ్యక్షుడు ఎల్పటి అశోక్ కుమార్



సిసి రోడ్ పనులు ప్రారంభిస్తున్న మండల అధ్యక్షుడు అశోక్ కుమార్.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 29)ః

గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ చౌడపూర్ మండల అధ్యక్షుడు ఎల్పటి అశోక్ కుమార్ అన్నారు. గురువారం చౌడాపూర్ మండల పరిధిలోని మందిపాల్ గ్రామంలో 5లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా సిసి రోడ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాము, మందిపల్ గ్రామ కమిటీ అధ్యక్షుడు బుచ్చయ్య, యాదయ్య, శివ దర్శన్, పుళ్ళప్ప, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# పశు సంతతిలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలుతో సీజనల్ వ్యాధుల కట్టడి

## -నేటి నుండి ఈనెల 30వరకు మండలంలో పశవులకు ఉచిత గాలికుంటువ్యాధి నివారణ టీకాలు పంపిణీ

### - మాడ్గుల మండల పశువైద్యాధికారి డాక్టర్ గ్యార శేఖర్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 29): పశుసంతతిలో సోకే సీజనల్ వ్యాధులను కట్టడి చేసేందుకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఎంతగానో దోహదం చేస్తుందని మాడ్గుల మండల పశు వైద్యాధికారి డాక్టర్ గ్యార శేఖర్ తెలిపారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మార్చి 1నుండి 30వరకు మాడ్గుల మండలంలోని అన్ని గ్రామాలలో మాడ్గుల, ఇర్విన్ పశువైద్య బృందాల ఆధ్వర్యంలో పశువులకు ఉచితంగా గాలి కుంటువ్యాధి నివారణ టీకాలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈమేరకు గాలికుంటువ్యాధి నివారణ టీకాలు పంపిణీ కార్యక్రమ వివరాలను గురువారం డాక్టర్ శేఖర్ వెల్లడిస్తూ తన పర్యవేక్షణలో మాడ్గుల పశువైద్యశాల వెటర్నరి అసిస్టెంట్ ఎన్. శివప్రసాద్, సిబ్బంది మార్చి 1న మాడ్గులలో, 2న అప్పారెడ్డిపల్లిలో, 4న జయరాంతాండ, 5న బాలుతాండ, 6న పకీరతాండ, 7న నాగిల్ల, 9న ఫిరోజ్‌నగర్,11న కాట్రగానితాండ, 12న కొర్రతాండ , 13న దొడ్లపహాడ్, 14న గుడితాండ, 15న కొల్కులపల్లి, 16న రాజీవ్‌నగర్‌తాండ, 18న నర్సాయపల్లి,19న నల్లజెర్వు, 20న పాతబ్రాహ్మణపల్లి,21న కొత్తబ్రాహ్మణపల్లి, 22న అన్నెబోయిన్‌పల్లి, 23న ఆర్కపల్లి, 25న ఆశిరెడ్డిపల్లి, 26న సుద్ధపల్లి గ్రామాలలో పశవులకు గాలికుంటువ్యాధి నివారణ టీకాలు చేయడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా ఇర్విన్ పశువైద్యశాల జెవిఓ రాజరాములు, సిబ్బంది, గోపాలమిత్రలతో కూడిన ద్వితీయ బృందం మార్చి1న అవురుపల్లి, 2న నల్లవారిపల్లి, 4న చంద్రాయన్‌పల్లి, 5న కలకొండ, 6న ఇర్విన్, 7న గిరికొత్తపల్లి, 9న నర్సంపల్లి, 11న అందుగుల , 12న అంతంపేట, 13న కూభ్యతాండ, 14న పల్లెతాండ, 15న జర్పులతాండ, 16న పల్గుతాండ , 18న రాందుగ్యాల , 19న దిల్‌వార్‌ఖాన్‌పల్లి, 20న సంద్రాల్లగడ్డతాండ, 21న మక్రిబండతాండ, 22న ఇర్విన్ రెడ్డిపురం, 23న రెడ్డిపురం గ్రామాలలో పశువైద్య బృందం పశువులకు గాలికుంటువ్యాధి నివారణ టీకాలు పంపిణీ చేయడం జరుగుతుందని, ఈనెల 23 నుండి 29వరకు అవసరాన్ని బట్టి పశువైద్య బృందం గ్రామాలను సందర్శించి ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పంపిణీ చేస్తుందని వివరించారు. ఈ అవకాశాన్ని మండలంలోని అన్ని గ్రామాల రైతులు, పశుపోశకులు, పాడిరైతులంతా సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ శేఖర్ కోరారు.

# గ్రామాభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతాం



చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 29) ః గ్రామాలాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తూ అభివృద్ధికి కృషి చేస్తున్నదని పామెన గ్రామ మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి అన్నారు. గురువారం చేవెళ్ల మండల పరిధిలోని పామెన గ్రామంలో రూ. 5లక్షలతో సీసీ రోడ్డు పనులను పామెన గ్రామ మాజీ సర్పంచ్ దవల్గారి గోపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఇప్పటికే గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. ఇంకా చేపట్టాల్సిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేసి గ్రామాభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతామన్నారు. గ్రామంలోని సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్తున్నట్లు గుర్తు చేశారు. గ్రామంలోని సమస్యలు తన దృష్టికి వస్తే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

# క్విజ్ విజేతలకు బహుమతి ప్రదానం



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 29): జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల బడంగ్పేట్ లో ఇంటర్ కాలేజస్ (అంతర్ కళాశాలల) విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ రాధిక పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రంగారెడ్డి జిల్లాకు సంబంధించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రాజేందర్ నగర్ నాలుగు టీములు ప్రభుత్వ డిగ్రీ కళాశాల బడంగ్పేట్ డిగ్రీ కళాశాల రెండు టీంలు క్విజ్ పోటీలో పాల్గొన్నాయి. ఈ సందర్బంగా ప్రిన్సిపాల రాధిక మాట్లుడుతూ...ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాజేందర్ నగర్ ప్రథమ స్థానంలో హయత్నగర్ ద్వితీయ స్థానంలో బడంగ్పేట్ తృతీయ స్థానంలో గెలుపొందారు. విజయకలందరికీ కళాశాల ప్రిన్సిపల్ రాధిక బహుమతి ప్రధానం సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ క్విజ్ కన్వీనర్ గా వ్యవహరించగా ఫిజిక్స్ కెమిస్ట్రీ బోటనీ జువాలజీ మ్యాథ్స్ కంప్యూటర్ లెక్చరర్స్ క్విజ్ మాస్టర్గా వ్యవహరించారు. అగ్రహారం చందోజీ రావు, డాక్టర్ ఎండి కరిముల్లా వ్యవహరించారు. విద్యార్థులకు బహుమతులు అందజేసిన ప్రిన్సిపల్ భవిష్యత్తులో నిర్వహించే అన్ని పోటీలకు మరిన్ని టీములు పాల్గొనాలని పోట పరీక్షలకు ఇవి ఉపయోగపడతాయని, విద్యార్థులు అన్ని పోటీలలో మంచి ప్రయత్నం చేయాలని బి ఎం సి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాధిక కోరారు.

# చిన్నపిల్లలను ఎత్తుకెళ్తున్న వ్యక్తిని నార్సింగి పోలీసులకు అప్పగించిన స్థానికులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 29) : చిన్నపిల్లలను చాక్లెట్ ఆశ చూపి ఎత్తుకెళ్తున్న ఓ వ్యక్తిని ప్రజలు పట్టుకొని నార్సింగి పోలీసులకు అప్పగించారు. వివరాల ప్రకారం.. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేసన్ పరిధిలోని హైదర్‌షాకోట్ ప్రాంతంలో పాఠశాలకు వెళ్తున్న చిన్నారులకు చాక్లెట్లను ఆశ చూపి మాయ మాటలు చెప్పి అపహరింతే వ్యక్తిని స్థానికులు పట్టుకున్నారు. వ్యక్తికి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు అదుపులోకి తీసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సొంత నిధులతో వీధిదీపాలు ఏర్పాటు చేయించిన కార్పొరేటర్ శ్రీనాథ్‌రెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 29) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 5 వ వార్డు పలు కాలనీలలో వీధి దీపాలు వెలుగక అంధకారంలో స్థానిక ప్రజలు నివసిస్తున్నారని ఈ విషయాన్ని కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ మేరకు కార్పొరేటర్ స్పందించి తన సొంత డబ్బులతో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. తన వార్డు పరిధిలో చాలా రోజుల నుంచి నూతన విద్యుత్ దీపాలు లేక పలు ఖాళీలు అంధ కారంలో ఉన్నాయని వెల్లడించారు. నూతన విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని కార్పొరేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా వారు పట్టించుకోకపోవడంతో తన సొంత నిధులతో వార్డు పరిధిలోని సాయి హర్షనగర్, సాయిరాంనగర్, సాయిరాం ఎన్‌క్లేవ్ కాలనీలలో వీధిదీపాలను ఏర్పాటు చేయించాలని అన్నారు. నూతన వీధిదీపాలు ఏర్పాటు చేయడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

# బీజేఎంసీ కార్యాలయంలో సమీక్షా సమావేశం



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 29) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవతో పని చేయడం జరుగుతుందని కార్పోరేషన్ కమిషనర్ వెల్లడించారు. కౌన్సిల్ హాల్లో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఆర్థిక సంవత్సరం చివరి మాసం కావడంతో అధికారులు, సిబ్బంది అందరూ ఆస్తి పన్ను వసూలులో భాగస్వామ్యం కావాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అన్ని విభాగాల సహాయకులు, వార్డు అధికారులు, సూపర్‌వైజర్లు, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, శానిటరీ జవాన్లు, మెప్మా రిసోర్స్ పర్సన్స్‌లు ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాం

★ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డి

★ చిన్నారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఏనుగు జంగారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 29): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతామని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు,ప్రజావాణీ కో ఆర్డినేటర్ జి.చిన్నారెడ్డి తెలిపారు. గురువారం రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్‌లీడర్,టీపీసీసీ ప్రచారకమిటీ ఎగ్జిక్యూటీవ్ మెంబర్ ఏనుగు జంగారెడ్డి ప్రణాళిక చిన్నారెడ్డిని మర్యాదపూర్వక కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతందని, ప్రజ లు ప్రభుత్వ పథకాలను స్వాగతిస్తున్నారని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని మెజార్టీ సీట్లు సాధించేందుకు కృషి చేయాలని చూచించినట్లు జంగారెడ్డి తెలిపారు.

# నూతన వధూవరులకు సుద్ధపల్లి మాజీ సర్పంచ్ ఆశీస్సులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 29): మాడ్గుల మండలం సుద్ధపల్లి గ్రామానికి చెందిన కొప్పుల అలివేలు, మల్లయ్యగౌడ్ దంపతుల కుమారుడు బాలకృష్ణగౌడ్, నవ్యల వివాహ కార్యక్రమాన్ని గురువారం కొల్కులపల్లి గేట్ సిద్ధాల దశరథం గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు, సుద్ధపల్లి మాజీ సర్పంచ్ గ్యార నర్సింహ్మా, మాజీ ఉపసర్పంచ్ కొప్పుల శేఖర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు గజ్జె సత్యంగౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ ఏర్పుల రామకృష్ణ, యూత్ కాంగ్రెస్ గ్రామకమిటి అధ్యక్షులు పందుల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామకమిటి అధ్యక్షులు డి. శ్రీనివాస్, స్వర్ణకారుల సంఘం మాడ్గుల అధ్యక్షులు మారోజు జగన్‌చారి వివిధ గ్రామాల నాయకులు కొప్పుల రాము గౌడ్, పందుల సురేష్‌గౌడ్, గజ్జె దుర్గయ్యగౌడ్, కొప్పుల శివగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థులు మానసిక ఆందోళనకు గురికాకుండా పరీక్షలు రాయాలి

**జిల్లా ఇంటర్ నోడల్ అధికారి ఎన్.శంకర్ నాయక్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి29)ః ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు మానసిక ఆందోళనకు గురి కావద్దని, ప్రశాంతమైన వాతావరణం లో పరీక్షలు నిర్వహించేలా అన్ని చర్యలు తీసుకున్నామని జిల్లా ఇంటర్ నోడల్ అధికారి ఎన్. శంకర్ నాయక్ తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో టెలి మానస్ హెల్ప్ లైన్ నంబర్లు 14416 టోల్ ఫ్రీ నెంబర్ 1-800-891-4416 ను ప్రదర్శించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రిన్సిపల్ సెక్రటరీ ఎడ్యుకేషన్ తెలంగాణ, ఇంటర్మీడియట్ బోర్డు సెక్రటరీ ఇచ్చిన సూచనలన్ని ఇంటర్మీడియట్ కోర్సులు నిర్వహిస్తున్న ప్రభుత్వ, ప్రభుత్వ రంగ, ప్రైవేట్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ పాటించాలని అన్నారు. కళాశాలల్లో,పరీక్షా కేంద్రాల్లో ఏవైనా అనుకోని సంఘటనలు జరిగితే వెంటనే జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కార్యాలయానికి సమాచారం అందించాలన్నారు. విద్యార్థులు వత్తిడికి లోను కాకుండా ప్రిన్సిపల్స్ తగు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షల వత్తిడికి లోనయ్యే విద్యార్థులు టెలిమానస్ / తెలంగాణ హెల్ప్ లైన్ నెంబర్ 14416 టోల్ ఫ్రీ నెంబర్ 1-800-891-4416 నెంబర్ కు ఫోన్ చేసి మానసిక వైద్య నిపుణుల ద్వారా తగు సూచనలు పొంది ఆందోళన చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు.

## కేజీబీవీలో ఘనంగా జాతీయ సైన్స్ డే వేడుకలు



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 29)ః జాతీయ సైన్స్ డే దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం కుల్కచర్ల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో జాతీయ సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేజీబీవీ ప్రత్యేక అధికారిని దేవి కిషన్ సర్.సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ... సర్ సీవీ రామన్‌ను స్ఫూర్తిగా తీసుకొని భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని సూచించారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడానికి సైన్స్ ఎంతో గాను ఉపయోగపడుతుంది అన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన వివిధ ప్రయోగ నమూనాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# మదనపల్లిలో జాతీయ సైన్స్ దినోత్సవం



పెద్దెముల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 29)ః జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా వికారాబాద్ మండల్ మదనపల్లి ప్రభుత్వ పాఠశాలలో సైన్స్ డే నిర్వహించారు. విద్యార్థులు సైన్స్ ప్రాజెక్టులు చేసి, బాల శాస్త్రవేత్తలుగా మారి ఔరా అనిపించి అబ్బుర పర్చారు. సిద్ధార్థ కాలేజ్ లెక్చరర్ పి.రాఘవేందర్ రెడ్డి మదనపల్లి ప్రభుత్వ పాఠశాలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. లెక్చరర్ రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులన్నారు. ఈ రోజు చేసిన సైన్స్ పరికరాలు రేపటి శాస్త్రవేత్తలుగా మారుస్తాయన్నారు. ఇలాంటి కార్యక్రమాలు పాఠశాలలో నిర్వహించడం వల్ల, విద్యార్థులలోని సజనాత్మకత విద్యార్థుల ప్రతిభ బయటపడి వారిని ఉన్నతులుగా తయారు చేస్తుందన్నారు.సైన్స్ డే అంటే ముందుగా గుర్తొచ్చే పేరు సి.వి. రామన్ ఆయన పేరుని ఎప్పుడు మనం తలుసుకుంటూనే ఉంటామని తెలిపారు. రామన్ ఎఫెక్ట్ అనే అంశంపై పరిశోధనలు చేసి వ్యాసాలను చూసి 1930 డిసెంబర్ నోబుల్ బహుమతి ప్రకటించిన రోజులు మనం గుర్తు చేసుకోవాలని తెలిపారు.ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి వెళ్లాలంటే తనలో ఉన్న టాలెంట్ ని ఇలాంటి సమయాల్లో చూపెట్టి ఉన్నత స్థాయికి వెళ్లాలని విద్యార్థులను ఉద్దేశించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ యాదయ్య, ఉపాధ్యాయులు, చంద్రశేఖర్ ,మీనా, శ్రీనివాస్, తాజుద్దీన్ వెంకట్ రెడ్డి గ్రామ యువకులు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో ఉన్న వాటర్ ట్యాంకును తొలగిస్తాం



శిథిలవస్థలో ఉన్న వాటర్ ట్యాంకును పరిశీలిస్తున్న అధికారులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 29)ఃప్రజలకు ప్రమాదకరంగా ఉన్న వాటర్ ట్యాంకులు తొలగిస్తామని డివి సుబ్రహ్మణ్యం, పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్ అన్నారు. కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామంలో 1982 సంవత్సరంలో నిర్మించిన వాటర్ ట్యాంక్ శిథిలావస్థకు చేరడంతో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... శిథిలావస్థకు చేరిన వాటర్ ట్యాంకు దగ్గరకు ప్రజలు ఎవరు కూడా వెళ్లకుండా జాగ్రత్త పడాలన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి నిధులు కేటాయించి తొలగిస్తామని చెప్పారు.

## రెండవ రోజు ఇంటర్ పరీక్షలు ప్రశాంతం

- రెండవ పరీక్షకు **1,016** మంది విద్యార్థులు గైరాజర్
- పరీక్షా కేంద్రాలను పరిశీలించిన డిఐఇఓ కిషన్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 29)ః మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలో నిన్న ఫిబ్రవరి 29న ప్రారంభమైన ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం వార్షిక పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఈ పరీక్షల్లో ఎటువంటిఅవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా, ప్రశాంతంగా ముగిసినట్టు జిల్లా ఇంటర్ మీడియట్ విద్యాశాఖ అధికారి ఎం. కిషన్ తెలిపారు. రెండవ పరీక్షకు 60, 322 మంది జనరల్ విద్యార్థులకు గాను 59,338 మంది హాజర్ కాగా, 984 మంది విద్యార్థులు గైరాజరైనట్టు, అలాగే, 1, 259 మంది ఒకేషనల్ విద్యార్థులకు గాను 1,227 మంది విద్యార్థులు హాజర్ కాగా 32 మంది విద్యార్థులు గైరాజరైనట్టు ఆయన వెల్లడిస్తూ, మొత్తంగా చూస్తే 61,581 మంది విద్యార్థులలో 1,016మంది విద్యార్థులు ఈ పరీక్షలకు గైరాజరైనట్టు ఆయన తెలిపారు. జిల్లాలో మొత్తంగా 60,565 మంది విద్యార్థులు పరీక్షలు రాశారన్నారు. జిల్లాలో ఎక్కడా కూడా మాల్ ప్రాక్టీసు కేసులు నమోదు కాలేదని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు.

# బోడుప్పల్ నగర పాలక సంస్థ అంచనా బడ్జెట్ 75 కోట్లు

## సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం




**సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ జక్క వెంకట్ రెడ్డి**

మేడిపల్లి మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 29)ః బోడుప్పల్ నగర పాలక సంస్థ సర్వసభ్య సమావేశం మేయర్ సామల బుచ్చిరెడ్డి అధ్యక్షతన 2024-25 ఆర్థిక సంవత్సరం వార్షిక బడ్జెట్ ను ప్రవేశ పెట్టారు. వార్షిక బడ్జెట్ ప్రారంభ నిలువను కలుపుకొని రూ.75 కోట్ల రూ.21 లక్షలుగా ప్రవేశపెట్టడంతో సభ్యులు ఏకగ్రీవంగా అమోదం తెలిపినట్లు ప్రకటలో తెలిపారు. ఇంటి పన్నుల ద్వారా రూ.16 కోట్లు, పన్ను ఇతర రాబడి రూ.41 కోట్ల రూ.70లక్షలు ఇతర గ్రాంట్లు కలుపుకొని మొత్తముగా రూ.75 కోట్ల రూ.21 లక్షలుగా రాబడి అంచనా వేసినట్లు పేర్కొన్నారు.అదే విధంగా అభివృద్ధి పనులకు,జీత భత్యాలకు ఇతరములకు అంచనా ఖర్చు రూ.72 కోట్ల రూ.38 లక్షలుగా అంచనా వేయగా మిగులు బడ్జెట్ రూ.2 కోట్ల రూ.83 లక్షల అంచనా వేసినట్లుగా తెలిపారు.సమావేశంలో ప్రతి డివిజన్ కు రూ.7 కోట్ల రూపాయలు పలు అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారు.ఈ సమావేశంలో కమిషనర్ జి.రామ లింగం,డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్, కార్పొరేటర్లు, కో -ఆప్షన్ సభ్యులు, మేనేజర్ నాగేంద్ర బాబు, డి.ఇ బాల మురళి, శారద, టౌన్ ప్లానింగ్ అధికారి కావ్య, వాటర్ వర్క్స్ అధికారులు, ఎలక్ట్రిసిటీ అదికారులు, వైద్యాధికారులతో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## డిగ్రీ లెక్చరర్ పరీక్ష ఫలితాల్లో

# స్వప్న స్టేట్ సెకండ్ ర్యాంక్



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 29)ః దోమ మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన విద్యార్థి పాలేపల్లి స్వప్న గురుకులాలలో డిగ్రీ లెక్చరర్ పరీక్ష ఫలితాలలో స్టేట్ సెకండ్ ర్యాంకు సాధించి సత్తా సాధించింది. తెలంగాణ ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన పొలిటికల్ సైన్స్ విభాగంలో స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించారు. నిరుపేద కుటుంబానికి చెందిన పాలేపల్లి సత్యమ్మ, వెంకటయ్య కుమార్తె స్టేట్ ర్యాంక్ సాధించడం పట్ల గ్రామస్తులు సన్నిహితులు బంధువులు వారికి అభినందనలు తెలియజేశారు.

# మెట్టుగడ్డ తాండా పాఠశాలను అకస్మిక తనిఖీ




దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 29)ః దోమ మండలంలోని మెట్టుగడ్డ తండా ప్రాథమిక పాఠశాలను కిష్టాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు లాల్య నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల తరగతి గదులను పరిసరాలను పలు రిజిస్ట్రార్లు పరిశీలించారు. విద్యార్థులను తెలుగు ఇంగ్లీషు గణితం కి సంబంధించిన పలు సామర్థ్యాలను విద్యార్థులతో చేయించారు. పాఠశాలలో ఉపాధ్యాయులు తయారు చేసిన పలు అంశాలకు సంబంధించిన భోధనోపకరణలు టి ఎల్ ఎం ను పరిశీలించి ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని మరింత చురుకుగా చదివేలా విద్యార్థులను ఉపాధ్యాయులు అన్నివిధాలా ప్రోత్సహించి తీర్చిదిద్దాలని ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ కు సూచించారు. ఈకార్యక్రమంలో కాంప్లెక్స్ సీఆర్పీ రెడ్యా నాయక్, ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ ఉపాధ్యాయులు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోట్ల రూపాయల విలువ చేసే విల్లాలు

● వారి నివాసాల నుంచి వచ్చే మురుగునీరు పేదల నివసించే బస్తీ లోకా

● ఆవేదన వ్యక్తం చేసిన కిస్మత్‌పూర్ మాజీ వార్డు సభ్యులు మహమ్మద్ షానవాజ్



మురుగునీటిని చూపుతున్న మహమ్మద్ షానవాజ్

గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 29) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని దర్గా ఖలీజ్‌ఖాన్ ప్రాంతానికి చెందిన ఓఆర్‌ఆర్ సర్వీసు రోడ్డుకు ఆనుకొని ఉన్న ఇన్‌డీ వేర్ విల్లాలలో నుంచి మురుగునీరు రోడ్లపై ప్రవహించి పక్కనే ఉన్న మసీద్, బస్తీలోకి మురుగునీరు చేరుతుందని కిస్మత్‌పూర్ మాజీ వార్డు సభ్యులు మహమ్మద్ షా నవాజ్ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోట్ల రూపాయల విలువ చేసే విల్లాలకు అనుమతులు ఇచ్చిన అధికారులు డ్రైనేజీ సదుపాయం కల్పించకపోవడంతో వారి నివాసాల నుంచి వచ్చే మురుగునీరు ఓఆర్‌ఆర్ సర్వీసు రోడ్డు గుండా పక్కనే ఉన్న మసీద్, బస్తీలోకి మురుగునీరు ప్రవహిస్తుందని మండిపడ్డారు. స్థానిక కార్పొరేటర్ విల్లాలలోని మురుగునీరు పేరుకుపోయిందని మున్సిపల్ సిబ్బందితో శుభ్రం చేయించి సర్వీసు రోడ్డుపై పోశారని, దాని ద్వారా అటుగా వెళ్తున్న ద్విచక్ర వాహనదారులు ఆ మురుగునీటిలో అదుపు తప్పి కింద పడిపోయారని అన్నారు. ఇదే కాకుండా దోమలు పెరగడంతో పాటు దుర్వాసన విపరీతంగా వస్తుందని చెప్పారు. స్థానిక కార్పొరేటర్ ధనవంతులు నివసించే కాలనీలలో చూపించే శ్రద్ధ పేదలు నివసించే బసీలపై చూపడం లేదన్నారు. ఇన్‌డీ వేర్ విల్లాల నుంచి వస్తున్న మురుగునీటిని అరికట్ట వారిపై చర్యలు తీసుకోవాలని కమిషనర్‌కు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని మహమ్మద్ షా నవాజ్ తెలిపారు. వెంటనే కమిషనర్ స్పందించి మురుగునీరు సమస్యను పరిష్కరించాలని లేని యెడల బస్తీవాసులతో కలిసి ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

# అంతర్రాష్ట్ర దొంగ అరెస్టు

● రూ. 8 లక్షల విలువైన బైకుల స్వాధీనం

● డిఎస్పి కె. బాలకృష్ణారెడ్డి




వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పి కె. బాలకృష్ణారెడ్డి

తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 29): కరణ్ కోట్ పోలీసులు ఎంతో చాకచక్యంగా వ్యవహరించి అంతర్రాష్ట్ర బైక్ దొంగను అరెస్టు చేయడంతో పాటు సుమారు రూ. 8 లక్షల విలువ చేసే 12 బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. రూరల్ సీఐ కార్యాలయంలో గురువారం దీనికి సంబంధించిన వివరాలను తాండూర్ డీఎస్పీ కే బాలకృష్ణారెడ్డి , సీఐ ఎన్ అశోక్ కుమార్‌లు తెలిపారు. గత ఆరు నెలల కాలంగా హైదరాబాద్, వికారాబాద్ రంగారెడ్డి జిల్లాల పరిధిలో తరుచూ బైక్ దొంగతనాలు జరుగుతున్నాయి. దీంతో వికారాబాద్ జిల్లా ఎస్పీ కోటిరెడ్డి అఫెండర్స్ సర్వ్‌లైన్స్ సిస్టమ్ (పాత నేరస్తుల నిఘా కార్యక్రమం) ప్రవేశపెట్టారు. ఈ విధానం ద్వారా కరణ్ కోట్ ఎస్సై విటల్ రెడ్డి గతంలో బైక్ చోరీలు ఎక్కడెక్కడ జరిగాయి. వాటి అఫెండర్స్ ఎవరు అనే విషయాలను ఆరా తీశారు. ఈ క్రమంలో రూరల్‌లో గత మూడు మాసాల్లోబైక్‌లు చోరీకి గురయ్యాయి. నిఘా కార్యక్రమం ఆధారంగా ఉదయము కరెంటు పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌతపూర్ చౌరస్తాలో బైకులు తనిఖీలు చేస్తున్న క్రమంలో బైక్ దొంగను పసిగట్టారు.

ఓ వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని స్టేషన్‌కు తీసుకెళ్లి విచారించగా అంతరాష్ట్ర బైక్ దొంగ గుట్టు రట్టైంది. కర్ణాటక రాష్ట్రం, కల్బురిగి జిల్లా , సేడం తాలూకా, కురుగుంట గ్రామానికి చెందిన బోస్లే నిఖిల్ (21) వృత్తి బైక్ మెకానిక్ అనుభవం ఉండడం వలన ఎలాగైనా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో బైకులను దొంగతనం చేసి వాటిని తక్కువ ధరకు అమ్ముకొని డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో బైకుల దొంగతనం చేయడం ప్రారంభించాడు. పోలీసు విచారణలో నేరస్థుడు నేరాన్ని అంగీకరించా రు. గౌతాపూర్ చౌరస్తా 1 బైక్ వికారాబాద్‌లో 4, తాండూరు పట్టణంలో 1, శేర్లింగంపల్లిలో 1, వై జంక్షన్ బాలాపూర్ లో 1, మూడు ఏరియా గుర్తుపట్టలేకపోయాడు మొత్తము 12 బైకులను చోరీ చేసినట్లు ఒప్పుకున్నాడు వాడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు బైక్ దొంగలను పట్టుకోవడంలో ధైర్య సాహసాలు ప్రదర్శించిన ఒక హెడ్ కానిస్టేబుల్ దస్తప్ప, కానిస్టేబుళ్ల, అశోక్, ప్రతాప్ సింగ్, నగదు రివార్డును అందజేశారు ఈ కార్యక్రమంలో కరణ్ కొట్ ఎస్సై విట్టల్ రెడ్డి పాల్గొన్నారు.




స్వాదీన చేసుకున్న బైక్‌లు

## ప్రెస్ అకాడమి చైర్మన్‌ను కలిసిన టియుడబ్ల్యుజె-ఐజెయు నాయకులు



ప్రెస్ అకాడమీ చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డికి బోకే అందజేస్తున్న వికారాబాద్ జర్నలిస్టులు.

వికారాబాద్,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి29): తెలంగాణ ప్రెస్ అకాడమి చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డిగా గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వికారాబాద్ టియుడబ్ల్యుజే(ఐజేయు) యూనియన్ జర్నలిస్ట్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లాలో నెలకొన్న జర్నలిస్ట్ ల సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. ఇటీవల చౌడాపూర్ మండల సూర్య దినపత్రిక విలేఖరి ఉదయ్ శంకర్ గుండెపోటుతో మృతి చెందిన విషయం చైర్మన్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. ప్రెస్ అకాడమి తరపున ఉదయ్ శంకర్ కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనికి ఆయన స్పందిస్తూ మార్చి 5వ తేదీ తర్వాత ప్రెస్ అకాడమీ కార్యాలయానికి వస్తే అన్ని విషయాలు సమగ్రంగా చర్చించి తగిన న్యాయం చేద్దామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ టియుడబ్ల్యుజే (ఐజేయు) జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీధర్, జిల్లా కోశాధికారి కె .రాఘువేందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు పి.చుక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి నివారణ చేపట్టాలి

● సమస్యను ముందే గుర్తించాలి ● గ్రామ పంచాయతీ బోర్లకు మరమత్తులు చేపట్టాలి ● మిషన్ భగీరథ డీఈ.జగన్మోహన్‌రెడ్డి,ఎంపీడీవో సరిత

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో సరిత, డీఈ జగన్మోహన్‌రెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 29):వేసవిలో నీటి ఎద్దడి తలె త్తకుండా ముందస్తు చర్యలకు సంసిద్దులు కావాలని మిషన్ భగీరథ డీఈ. జగన్మోహన్‌రెడ్డి, ఎంపీడీవో సరిత సూచించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో కలిసి తాగునీటీ సరఫరాపై సమీక్షించారు. క్షేత్రస్థాయిలో గ్రామాలలో పర్యటించి తాగునీటి సరఫరాలో ఉత్పన్నమయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి సరిచేయాలన్నారు. గ్రామాలలో గ్రామ పంచాయతీ బోర్లను గుర్తించి మరమత్తులు చేపట్టాని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. కార్యక్రమంలో సూపరిండెంట్ రహమాన్, మిషన్ భగీరథ ఏఈ అరుణ్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులను అధిగమించేందుకు గంజాయి దందా



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 29) : ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడేందుకు ఓ యువకుడు గంజాయి అమ్మకాన్ని ఎంచుకొని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిన సంఘటన పోచారం ఐటి కారిడార్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ బి.రాజు వర్మ తెలిపిన వివరాలు..పోచారం ఐటిసి పోలీసు స్టేషన్ పరిధిలోని జోడిమెట్ల నుండి కొర్రెముల వెళ్లే దారిలో బీహార్ రాష్ట్రానికి చెందిన వికాస్ కుమార్(24) నల్ల రంగు సంచితో అనుమానస్పదంగా తిరుగుచుండగా గమనించిన పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించారు. సంచిలో 200 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. స్థానికంగా వాటర్ ప్లాంట్ లో పనిచేస్తున్న వికాస్ కుమార్ ఇటీవల ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. వీటిని అధిగమించి ఎక్కువ డబ్బులు సంపాదించాలంటే గంజాయిని ఎక్కువ ధరకు అమ్మాలని నిర్ణయించుకున్నాడు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో బీహార్ రాష్ట్రానికి చెందిన శరణ్య వద్ద 200 గ్రాముల గంజాయిని కొనుగోలు చేసి స్థానికంగా అమ్మేందుకు ఎత్తినిస్తుండగా గురువారం ఉదయం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గంజాయితో పాటు సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

## అన్నానగర్‌లో శ్రీ రేణుక ఎల్లమ్మ, నల్ల పోచమ్మ అమ్మవార్ల ఆలయ నిర్మాణానికి భూమి పూజ



భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 29) : పోచారం మున్సిపాలిటీ పరిధి పోచారం అన్నానగర్ కాలనీలో శ్రీ రేణుక ఎల్లమ్మ, నల్ల పోచమ్మ అమ్మవార్ల ఆలయ నిర్మాణానికి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి గురువారం మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, ఎంపీపీ ఏనుగు సుదర్శణ్ రెడ్డిలతో కలసి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు దాసరి శంకర్, నాయకులు సామల బుచ్చిరెడ్డి, ఆకిటీ బాల్‌రెడ్డి, బద్దం జగన్ మోహన్ రెడ్డి, చిన్న నర్సింహా గౌడ్, సామల యాదిరెడ్డి, సామల సందీప్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెసు పార్టీ అభివృద్ధికి అందరం కలిసి పని చేద్దాం

● మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణా రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 29): నియోజకవర్గ అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా అందరూ కలిసి ముందుకు రావాలని ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపర్చాలని మాజీ శాసన సభ్యులు తీగల కృష్ణారెడ్డి అన్నారు. గురువారం నాడు తీగల కృష్ణారెడ్డి క్యాంపు కార్యాలయంలో మీర్పేట్ కు చెందిన పలువురు కార్పొరేటర్లు తీగల కృష్ణారెడ్డిని కలిశారు. కార్పొరేషన్ లోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు అందుకు చర్యలు తీసుకుంటానని ఆయన అన్నారు. ప్రజా ప్రతినిధులు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయనను కలిసిన కార్పొరేటర్లు అక్కి మాధవి ఈశ్వర్, అరుణ ప్రభాకర్ రెడ్డి, గజ్జల రామచందర్, వేముల నరసింహ, నందకుమార్, నాయకులు ఊళ్లో హనుమంత రెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ భూములను కాపాడే బాధ్యత అధికారులదే...

### జగన్ గూడ మాజీ సర్పంచ్ చందుపట్ల విష్ణువర్ధన్ రెడ్డి




షామిర్ పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి, 29) :ప్రభుత్వ భూములను కాపాడే బాధ్యత అధికారుల దేనని జగన్ గూడ మాజీ సర్పంచ్ చందుపట్ల విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం మూడు చింతలపల్లి మండలం జగన్ గూడా గ్రామంలో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జగన్ గూడ గ్రామంలోని గ్రామకంఠం భూమి (తోట బావి) నందు.. యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ వారిచే క్రీడా మైదానంలో వాకింగ్ ట్రాక్. యువకులకు వ్యాయామం చేసుకోవడానికి ఓపెన్ జిమ్, మహిళలు బతుకమ్మలు వేసుకోవడానికి సంప్ హౌస్ ఏర్పాటు, ఆ స్థలం చుట్టూ పూల మొక్కలు, ఔషధ మొక్కలు నాటి అందంగా తీర్చిదిద్దినందుకుగాను యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని చెప్పారు. ఇంకా ఈ స్థలంలో చిన్నారులు ఆడుకునేందుకు ఆట పరికరాలు ఏర్పాటు చేయవలసిందిగా సంస్థ ప్రతినిధులను కోరుతున్నామని అన్నారు. గ్రామ కంఠం భూమిలో అప్పటి కలెక్టర్ చొరవతో బతుకమ్మ ఘాటును, క్రీడామైదానం ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రస్తుతం ఆ భూమిని అధికారులు పరిరక్షించవలసిందిగా హరితహారం లో భాగంగా మొక్కలు నాటించాలని కోరారు. అనంతరం మూడు చింతలపల్లి మండల తాసిల్దార్ జగన్ గూడా గ్రామ ప్రత్యేక అధికారి వెంకట నరసింహారెడ్డి మాట్లాడుతూ... గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయుటకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. గ్రామ కంఠం భూమికి సంబంధించిన వివరాలను తెలుసుకొని ఆ దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ భూములను కాపాడుటకు తాము కృత నిశ్చయంతో ఉన్నట్లు చెప్పారు. అనంతరం గ్రామపంచాయతీ సిబ్బందిని, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులను ఈ సందర్భంగా సన్మానించారు. మూడు చింతలపల్లి మండలానికి నూతనంగా విచ్చేసిన తహసిల్దార్ వెంకట నరసింహారెడ్డిని మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వే ఆఫ్ యునైటెడ్ హైదరాబాద్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శి మనీ, మాజీ ఉపసర్పంచ్ బుద్ధి శ్రీనివాస్. మాజీ వార్డు సభ్యులు జహంగీర్, అనిల్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఉపాది హామీ పనులను వేగవంతం చేయాలి

### ● వచ్చే హరితహారంలో మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి ● డిఆర్డీవో సాంబ శివరావు



కీసర,మేజర్ న్యూస్(ఫిబ్రవరి,29):ఉపాధి హామీ పనులకు కూలీల సంఖ్యను పెంచాలని మేడ్చల్ జిల్లా డిఆర్డీవో సాంబ శివరావు అన్నారు. జిల్లాలోని కీసర మండల పరిషత్తు కార్యాలయంలో గురువారం మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం లో మాట్లాడుతూ... గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులను గుర్తించి, వేగవంతం చేయాలన్నారు. గ్రామీణ క్రీడ ప్రాంగణాలు,పల్లె ప్రకృతి వనాలు, హరితహారం మొక్కలను వేసవి నుండి పరిరక్షించాలని,అన్నారు.వచ్చే 2024-2025 సంవత్సరానికి నిర్దేశించుకున్న హరితహారం మొక్కలను నాటేందుకు సిద్ధం చేసుకోవాలని,అలాగే ఉపాది హామీ పనులకు గ్రామనుంచి 50 మంది కి తగ్గకుండా జాబ్ కార్డ్ లు ఇచ్చి కూలీలను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.కార్యదర్శులు, అధికారులు వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని కోరారు.గ్రామాల్లో అక్రమ నిర్మాణాలు అడ్డగోలుగా జరుగుతున్నాయని ఫిర్యాదులు వస్తున్నాయని అట్టి నిర్మాణాలను కట్టడి చేసి, ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా చూడడమే కాకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని కార్యదర్శులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గ్యామ,ఏపీవో అర్పిత,టీఏ జైపాల్ ,కార్యదర్శులు పాల్గొన్నారు.

# అంగ రంగవైభవంగా జరిగిన సుశాంత్ కుమార్ పెండ్లి వేడుకలు

### ● గోవాలో గొప్పగా జరిగిన పెండ్లి



పెండ్లికి హాజరైన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూరు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 29): వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణా నికి చెందిన ప్రముఖ డాక్టర్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేత ఇన డాక్టర్ సంపత్ కుమార్ కుమారుడైన సుశాంత్ కుమార్ పెండ్లి అంగ రంగ వైభవంగా జరిగింది. గోవాలోని జూరి రిసార్ట్‌లో గురువారం నాడు పెండ్లి ఘనంగా జరిగింది. ఈ పెండ్లి వేడుకలకు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డితొ పాటు పలువురు ప్రజాప్రతి నిధులు నేతలు కుటుంబ సభ్యులు, మిత్రులూ తదితరులు హాజరయ్యారు. నూతన వధూవరులైన సుశాంత్ కుమార్ లహర్యలను ఆశీర్వదించారు. ఇందుకు సంబంధించి న రిసెప్షన్ ను వచ్చే నెల మూడో వ తేదీన హైదరాబాద్ నగర సమీపంలోని శంషాబాద్ ప్రాంతంలో ఏర్పాటు చేశారు.

# నాగుల పల్లిలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చంద్రశేఖర్



పెద్దేముల్,మేజర్‌న్యూస్ (పిబ్రవరి 29): పెద్దేముల్ మండల పరిధిలో ని నాగుల పల్లి గ్రామంలో ఓఉఔఖీఇఉఖి నిధుల ద్వారా సీసీ రోడ్డు మరియు అండర్ డ్రైనేజి పనులను గ్రామస్థులతో కలిసి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చంద్రశేఖర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ... గ్రామాభి వృద్ధి కోసం ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సహకారం తో ఇంకా ఎన్ని నిధులయినా తీసుకరావడానికి ప్రయత్నం చేస్తాను అని,తెలిపారు. ఈ కార్యక్రమం లో నాగిరెడ్డి, రాంరెడ్డి, శేఖర్, వీరా రెడ్డి, జె. శ్రీనివాస్, నాగేష్, నర్సిములు, యాదవ రెడ్డి, చందు తదితరులు పాల్గొన్నారు.

# రుక్మాపూర్‌లో సిసి రోడ్డు పనులు

### ప్రారంభించిన ఎస్. నారాయణ్ రెడ్డి

### ● గ్రామస్తుల ఆహ్వానం మేరకు వెళ్లిన పెద్దేముల్ సొసైటీ డైరెక్టర్ ఎస్ నారాయన్ రెడ్డి



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

పెద్దెముల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 29): పెద్దేముల్ మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకంలో 5 లక్షల రూపాయలతో గ్రామస్తులు సి సి రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పెద్దేముల్ మాజీ మండల అధ్యక్షులు నారాయణ్ రెడ్డి టెంకాయ కొట్టి సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు, పాల్గొన్నారు. అనంతరం ఎస్ నారాయణరెడ్డి మాట్లాడుతూ.. తాండూర్ ఎమ్మెల్యే బయ్యని మనోహర్ రెడ్డి సహకారంతో ఇంకా మునుముందు రుక్మాపూర్ గ్రామానికి కావలసిన నిధులను మంజూరు చేయిస్తామని తెలిపారు. రుక్మా పూర్ గ్రామస్థులు అంతా కలిసి నారాయణ్ రెడ్డి ని శాలువా పూల మాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కుర్వ మల్లేశం, టి చెంద్రప్ప, శివరాజ్, ఎస్.శ్రీనివాస్, ఎస్.సురేందర్,పెద్ద రాచయ్య, చెంద్రప్ప, వీరప్ప, కె శేకర్,మహేష్, పెంటప్ప తదితరులు ఉన్నారు.

# పీర్జాదిగూడ అభివృద్ధికి తోడ్పాటు అందించండి

### ● ఆస్తి పన్ను చెల్లింపుపై 90శాతం రాయితీ పొందండండి

### ● భవన యజమానులకు పిలుపునిచ్చిన కమిషనర్ త్రిశేశ్వర్ రావు



మేడిపల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 29): పీర్జాదిగూడ నగర అభివృద్ధికి తోడ్పాటు అందించాలని పీర్జాదిగూడ కమిషనర్ త్రిలేశ్వరావు అన్నారు. ఈ మేరకు పీర్జాదిగూడ మునిసిపల్ కార్పొరేషన్ ఆస్తి పన్ను చెల్లింపుల కోసం వన్ టైమ్ సెటిల్మెంట్ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు.ఈ పథకం ప్రకారం పన్ను చెల్లింపుదారులకు వర్తించే వారి వడ్డీ మొత్తాలపై 90 శాతం వరకు తగ్గింపును పొందవచ్చని, బకాయి ఉన్న ఆస్తి పన్ను మొత్తం ఆధారంగా వడ్డీ మొత్తం లెక్కించబడుతుందని,ఆస్తి పన్ను తగ్గింపు పథకం ఆర్థిక సంవత్సరానికి లెక్కించిన వడ్డీ మొత్తానికి మాత్రమే పన్ను రాయితీని కల్పిస్తున్నట్లు కమిషనర్ త్రిశేశ్వర్ రావు తెలిపారు. ఆస్తి పన్ను చెల్లింపుదారులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాయితీ పొందాలని కోరారు.ఆస్తి పన్ను సకాలంలో చెల్లించి నగర అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కోరారు.

# శ్రీశైలానికి శివస్వాముల పాదయాత్ర



మెట్లకుంట నుంచి శ్రీశైలానికి పాదయాత్రగా బయలుదేరి వెళ్తున్న శివస్వాములు

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 29): నియమ, నిష్టలతో మాల ధరించిన శివస్వాములు శ్రీశైలానికి పాదయాత్ర చేపట్టారు. గురువారం బొంరాస్‌పేట్ మండలంలోని మెట్లకుంట నుంచి శివస్వాములు శ్రీశైలానికి పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. అంతకు ముందు గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామానికి చెందిన 16 మంది శివస్వాములు గురుస్వామి ఆధ్వర్యంలో ఇరుముడులు ధరించి పాదయాత్ర చేపట్టారు. పాదయాత్రకు బయలుదేరిన వారిలో శివస్వాములు దోమ వెంకటేశ్, జయవర్ధన్ రెడ్డి, రవి, హన్మంతు, నరేశ్, భీమయ్య, శ్రీకాంత్, వెంకటేశ్, క్రిష్ణ, నవీన్, ప్రవీణ్, శివ, ధీరజ్, బైరం శివ, టేలకోడ్ నరేశ్, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

# సీతారామాంజనేయ స్వామి ప్రాణప్రతిష్ఠ

### ● ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి మేయర్ జక్కా వెంకట్ రెడ్డి



మేడిపల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 29): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 18వ డివిజన్ పార్వతి నగర్,న్యూ శ్రీరామ్ నగర్ కాలనీలో స్థానిక కార్పొరేటర్ కుర్ర శాలిని శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ సీతారామాంజనేయ స్వామి విగ్రహ,ప్రాణప్రతిష్ట కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్ రెడ్డిలు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానసిక ప్రశాంతకు ఆలయాలు కొలువై ఉంటాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, కార్పొరేటర్లు, కో అప్షన్ సభ్యులు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.